విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

నాడు-నేడు పనులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు మర్రిపాడు మండలం చిలకపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పథకం కింద 1.37 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు గదులను శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఆరో తరగతి, ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్న సామాజిక శాస్త్రం పరీక్షలు గమనించారు. ఓఎంఆర్ షీట్లు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాడు నేడు పనుల పురోగతిని, అమ్మ ఒడి నిధులు వినియోగం, మరుగుదొడ్ల పరిశుభ్రత తదితర అంశాలను ప్రధానోపాధ్యాయురాలు తానియాను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు పొందేందుకుగాను దరఖాస్తులను ఈనెల 7వ తేదీలోగా అందజేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం చిలకపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వివిధ సేవల గురించి వివరాలను సచివాలయ అడ్మిన్ మాధవను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామ సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు మొత్తం 32 గాను 28 భవనాలు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కు పంచాయతీరాజ్ ఏఈ జయరాం రెడ్డి వివరించగా మిగిలిన 4 భవనాలను కూడా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఈ కి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో నాగమణి, సర్పంచ్ రమా మోహన్ రెడ్డి తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. ఎంపీపీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ పొనుగోటి మౌనిక అన్నారు. శుక్రవారం మండలంలోని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సర్పంచ్ సాదు శ్రీలత అధ్యక్షతన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ పొనుగోటి మౌనిక, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ హాజరైనారు ఈ సందర్భంగా ఎంపీపీ పొనుగోటి మౌనిక మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలందించడంలో నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్య అధికారులకు చూచించారు ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని అన్నారు.హాస్పటల్ కి ఎక్యూప్మెంట్ చేపట్టాల్సిన మరమ్మతులుమరియు హాస్పిటల్ కి సంబంధించిన మౌలికవసతుల కల్పనకు కు సంబంధించిన ప్రతిపాదనలుత్వరగా సమర్పించిపనులు మొదలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, సర్పంచ్ సాదు శ్రీలత, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, డాక్టర్ శ్రీనువాసులు, సీహెచ్ఓ శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు దుప్పట్లు పంపిణీ చేసిన దర్గా పీఠాధిపతి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎ ఎస్ పేటలోని శ్రీ హజరత్ వారి దర్గా వద్ద ఉంటున్న భక్తులకు దర్గా పీఠాధిపతి ఉపపీఠాధిపతి ఎస్ జి ఎన్ హాఫీజ్ పాషా, ఎస్ జి ఎన్ జునేద్ పాషా ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం దర్గా ఆవరణలో దర్గా తరపున పీఠాధిపతి ఉప పీఠాధిపతి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి దర్గాకు భక్తులు వచ్చి నివసిస్తున్నారని తెలిపారు. శ్రీ హజరత్ వారి కృప కటాక్షాలు వారికి కలిగే వరకు దర్గా వద్దనే ఉంటున్నారని తెలిపారు . ప్రస్తుత సీజన్లో వర్షాలు చలిగాలులు వీ స్తున్నాయ ని దుప్పట్లు లేక ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. దాంతో సుమారు 500 మంది పేద భక్తులకు దుప్పట్లో పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా సిబ్బంది ముస్లిం పెద్దలు దర్గా అకౌంటెంట్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

పొలంపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కలిగిరి: కలిగిరి మండలంలోని పొలంపాడు, వీరారెడ్డిపాలెం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లలో ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంధించి పేదల పక్షపాతి పేరెన్నిక గన్న ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుంతున్న వైనం తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటూ చిన్న చిన్న సమస్యలుకు తక్షణం పరిష్కారం చుపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.

సచివాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: అనంతరం జిల్లా కలెక్టర్ డీసీ పల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి పంచాయతీ కార్యదర్శి మహేంద్రను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని జిల్లా కలెక్టర్ వాలంటీర్లను విచారించారు. సక్రమంగా పంపిణీ చేస్తున్నామని వారు బదులిచ్చారు. ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు నెంబరు అనుసంధానం ఎంతవరకు వచ్చిందని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ను ప్రశ్నించగా 61 శాతం పూర్తయిందని సమాధానం చెప్పడంతో నూరు శాతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వాలంటీర్లకు సూచించారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని కలెక్టర్ తాసిల్దార్ కు, సచివాలయ సిబ్బందికి సూచించారు. చేయూత పథకం లబ్ధి పొందేందుకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వీలైనంత త్వరగా ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రైతులకు అవసరమైన అడంగల్ తదితర పత్రాలను కూడా జాప్యం చేయకుండా సత్వరమే ఇవ్వాలన్నారు.

జగనన్న లేఅవుట్ ను పరిశీలన

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలోని మహదేవపురం రోడ్డులో గల జగనన్న లేఅవుట్ లో సుమారు 1400 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, ప్రస్తుతం 700 కి పైగా ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. కాగా ఇలా నిర్మాణాల్లో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం లేఅవుట్ ను పరిశీలించారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం ఇతర నాయకులు కలిసి ప్రతి ప్లాటు వద్దకూ తిరుగుతూ వాస్తవాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని దృఢంగా, పదికాలాలపాటు పటిష్టంగా నిలిచేలా నిర్మించుకోవాలని కోరుకుంటారని, కానీ ఇక్కడ పరిస్థితులు చూస్తే దారుణంగా ఉన్నాయని అన్నారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమచేస్తారని గ్యారెంటీ కనిపించడం లేదని, దుర్మార్గపు పరిపాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నుంచి ఇంతకంటే ఏమీ ఆశించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నాయకులు తల్లపనేని రవీంద్ర, ముప్పవరపు వేణు, దివి శ్రీధర్, చుండూరి శ్రీను, షేక్ ఫిరోజ్, కొత్తకోట మహేష్, బద్దిపూడి శిఖామణి, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, దువ్వూరి రమేష్, మణికే మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గ్రామఅభివృద్ధి పనులను గుర్తించండి: సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఉపాధిహామీ పథకం లో గ్రామాభివృద్ధి కి ఉపయోగపడే పనులు గుర్తించాలని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని చుండి సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయగ్రామీణఉపాధిహామీ పథకంలో 2022-23ఆర్థికసంవత్సరమునకు సంబంధించిన పనులను గుర్తించుటకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సతీష్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సమీర్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాదు, ఫీల్డ్ అసిస్టెంట్ ఇరుపని వినయ్, మేట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించేలా కార్తీక దీపోత్సవం:కోటంరెడ్డి

ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలి - ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు గణేష్ నిమజ్జన ఘాట్ వద్ద ఆధ్యాత్మికతను పెంపొందించేలా కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గణేష్ నిమజ్జన ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ సింహపురి కార్తిక మహాదీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ తేదీ ఉదయం నుంచి రాత్రి వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శివపార్వతుల కళ్యాణంతో పాటు జీవనదుల నుంచి జలాలను తీసుకుని వచ్చి భక్తులపై అభిషేకిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు కేరళ మహిళల పంబ మేళ, కోలాటాలు, మహిళా మంగళ వాయిద్యాలు అనేక రకాల సాంస్కృతిక దళాలు ముందుకు సాగుతూ, వారి వెనుక 1008 మంది మహిళలతో కార్తీక దీపాలు చేతపట్టుకొని శోభాయాత్ర గణేష్ నిమజ్జన ఘాట్ వరకు జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు హరిద్వార్ నుంచి అర్చకులు వచ్చి గంగాహారతిని అత్యంత అద్భుతంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ ప్రతిష్టించిన శివలింగానికి స్వయంగా ప్రతి ఒక్కరు అభిషేకం చేయవచ్చని వివరించారు ఈ కార్యక్రమంలో వేలాదిమంది మహిళలు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భక్తుల సౌకర్యార్థం వారికి ఎటువంటి అసౌకర్యం ఏర్పడకుండా మౌలిక వసతులు, మంచినీటి వసతి సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు, స్థానిక కార్పొరేటర్ కువాకల్లు విజయలక్ష్మి, వైసిపి సీనియర్ నేత మిద్దె మురళీకృష్ణ యాదవ్, బిజెపి నేతల సురేందర్ రెడ్డి, ఏవిఆర్ మోహన్ రావు, విజయ్ కార్తీక దీపోత్సవ కమిటీ సభ్యులు వెన్నెల, కే.రాజేశ్వరి భయ్యా మల్లికా, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జెన్కో ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఏపీ జెన్కోను కారు చౌకగా విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న తొమ్మిది లక్షల 75 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని, పారిశ్రామిక ప్రాంతమైన జిల్లాలో పరిశ్రమల పేరుతో తీసుకున్న భూముల్లో పరిశ్రమలను నిర్మించి స్థానిక యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలను ఏర్పాటు చేయాలని అన్నారు అదేవిధంగా జిల్లాల విభజన అనంతరం జిల్లాకు మిగిలిన ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీ జెన్కోను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు పరిశ్రమల్లో పనిచేసే యువతీ యువకులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్ట్ పనులు వేగవంతం చేయాలని జువ్వలదిన్నె దగ్గర ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని కర్నూలు జిల్లాలో రైల్వే వ్యాగన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని . ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మాధవ్ డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకర శ్రీనివాసులు డివైఎఫ్ఐ కావ డివిజన్ కార్యదర్శి పి నరసింహ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చైతన్య తరుణ్ కృష్ణ నాని తదితరులు పాల్గొన్నారు

నెల్లూరు, అనంతపురం డిఈవోల బదిలీలను ఉపసంహరించాలి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: మండలి ఓటర్ల నమోదులో అక్రమాల్ని అరికట్టాలి!! రాష్ట్ర విద్యాశాఖ ఉన్నట్టుండి నెల్లూరు, అనంతరపురం జిల్లా విద్యాశాఖాధికారులను "పరిపాలనా పరమైన" కారణాలతో బదిలీ చేసింది. శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఓటర్ల ప్రక్రియ జోరుగా జరుగుతున్న కీలక సమయంలో ప్రైవేటు టీచర్ల సర్వీసు సర్టిఫికేట్లను ధృవీకరించాల్సిన డియివోలను బదిలీ చెయ్యడంలోని ఆంతర్యం ఏమిటి గత నెలరోజులుగా పాలకపార్టీ అభ్యర్థి నెల్లూరు డియివో పై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాడు. అన్ని నిబంధనల్ని తుంగలో తొక్కి వేలాదిగా అనర్హులను ఓటర్లుగా అంగీకరించమని బెదిరింపులు చేస్తున్నాడు. దానికి లొంగక ఎన్నికల సంఘమిచ్చిన రూల్సును పాటిస్తున్నందున డియివో పై పాలకపార్టీ కన్నెర్రచేసి ఆఘమేఘాలమీద బదిలీచేయించింది. అనంతపురం డియివోది కూడా ఇదే పరిస్థితి. ఉపాధ్యాయ ఓటర్ల నమోదు తుది ఘట్టానికి చేరుకొంది. ఈ సమయంలో డియివో బదిలీ మొత్తం ప్రక్రియను అస్తవ్యస్తం చేస్తుంది. భారీ అక్రమాలకు తెరతీసే దుర్మార్గంలో భాగమిది. ఎన్నికల కమిషన్ అక్టోబరు 20 నాటి తన ఉత్తర్వుల్లో ఓటర్ల జాబితా తయారీల్లో కీలకపాత్ర పోషిస్తున్న అధికార్ల నెవ్వరినీ బదిలీ చెయ్యరాదని ఆదేశించింది. వీరంతా ఎన్నికల సంఘం పరిధిలోకి వచ్చినట్టేనని వీరి బదిలీకి జాతీయ ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. విద్యాశాఖ దీన్ని బేఖాతరుచేసి పాలకపార్టీకి వంతపాడ్డం విచిత్రంగా వుంది. కావున తక్షణం నెల్లూరు, అనంతపురం డియివోల బదిలీలని రద్దుచెయ్యాలని, ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియను ఖచ్చితమైన నిబంధనల మేరకు కొనసాగించాలని డిమాండు చేస్తున్నాము. లేని పక్షంలో తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొవలసి వుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.బాలసుబ్రహ్మణ్యం, ఎన్.సతీష్, బి.నగేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చలపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశంలో ముంబయి ఐఐటి బృందం

విశాలాంధ్ర-కందుకూరు: ఎలక్ట్రికల్ వాహనాల తయారీ నిర్వహణలపై ఆధునిక సాంకేతికతను దేశంలోని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముంబై ఐఐటి పూర్వ విద్యార్థులు అవిష్మా , సుశీత్ రెడ్డి ల బృందం అపూర్వ యాత్రకు పూనుకున్నారు. ఇందులో భాగంగా మద్రాస్ ఐఐటి సందర్శన మార్గమధ్యలో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి వచ్చారు. జీరో పొల్యూషన్ లక్ష్యంగా వారి ఢిల్లీ టు ఢిల్లీ యాత్రకు వారు సొంతగా రూపొందించిన ఎలక్ట్రికల్ కారులో పర్యటిస్తున్నారు. 70 రోజుల్లో ఈ పర్యటన లక్ష్యంగా కాగా 30వ రోజు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకున్నామన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం సాయంత్రం వరకు విద్యార్థులతో ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన కల్పించారు. మద్రాస్ ఐఐటీ కి బయలుదేరి సమయంలో ఇంజన్ పనిచేసే తీరు ఇతర వాహనాలకు, ఇ.వి కి వున్న స్మార్ట్ నెస్ తేడాను ప్రదర్శించారు. ముంబై(బాంబే) ఐటిఐ పూర్వ విద్యార్థుల సంఘంలో కీలక పాత్ర పోషిస్తున్న అవిష్మా మాట్లాడుతూ వారం రోజులు తేడాతో పాము 70 రోజుల లక్ష్యాన్ని చేరుకోగలిగామని ఆశ భావం వ్యక్తం చేశారు. పొల్యూషన్ రహిత ప్రయాణంతో పాటు వ్యయ ప్రయాసలు కూడా చాలా తక్కువగా ఉంటాయని తమ అనుభవంతో తెలుసుకున్నామన్నారు ఎలక్ట్రికల్, మెకానికల్, ఇ.సీ.ఇ బ్రాంచీల విద్యార్థులందరికీ భవిష్యత్తులో ఎలక్ట్రికల్ వాహనాల రంగంలో అనూహ్య అవకాశాలుంటాయని ఆమె విద్యార్థులకు ఉద్బోధించారు. కోటి కొలువుల విద్యుత్ వాహన రంగం భవిష్యత్తులో మూడు నాలుగు ఏళ్లలో విద్యుత్ వాహన తయారీ నిర్వహణ రంగంలో కోటి మంది ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలు లభించును న్నాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తుందని బృంద మరో సభ్యుడు సుశిత్ రెడ్డి వెల్లడించారు. 2016లో తాను సోలార్ టూ వీలర్ తో 79 రోజుల్లో 7400 కిలోమీటర్ల పైనుంచి గిన్నిస్ రికార్డు సాధించాక, సహసర విద్యార్థులతో విద్యుత్ వాహనాల తయారీ, పర్యటనకు ప్రణాళిక రూపొందించామన్నారు. దేశంలోని ఐఐటీలు, నీట్, డీమ్డ్ యూనివర్సిటీలలో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను ప్రయోగాత్మకంగా వివరించేందుకు పూనుకున్నామన్నారు. అయితే మద్రాస్ ఐఐటి రూట్ లో ఉన్న ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం అభ్యర్ధన మేరకు ఈ సంస్థను సందర్శించామన్నారు. ఇప్పటివరకు తాము అవగాహన సదస్సులో నిర్వహించిన సంస్థల విద్యార్థులకు దీటుగా ప్రకాశం విద్యార్థుల ఆసక్తి తమకు సంతృప్తినిచ్చిందన్నారు. మంచి సంశయాలను వ్యక్తం చేసిన విద్యార్థులకు అక్కడికక్కడే ప్రోత్సాహకంగా ఆధునిక వాటర్ బాటిల్స్, టీ షర్ట్స్, పినాట్ చాక్లెట్ స్వీట్స్, అందజేసామన్నారు. బాలికల హాస్టల్ లో విద్యార్థులు గ్రూపులు గ్రూపులుగా కూర్చుని అల్పాహారం భోజనం తింటున్న దృశ్యాలు తనను అబ్బురపరిచాయని అవిష్మా ప్రశంసించారు. అవగాహన సదస్సు అనంతరం బృంద సభ్యులను విద్యార్థులు మేనేజ్మెంట్ సత్కరించారు. కాలేజీ అకాడమిక్ ఇంచ్ చార్జ్ ఎస్.ఎమ్. మీరావలి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని రామయ్య వెల్లడించారు. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

కార్తీక దీపోత్సవానికి తరలిరండి

41 వ డివిజన్ కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి ప్రచారం



విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): ఈనెల ఏడో తేదీన స్వర్ణాల చెరువులోని గణేష్ ఘాట్ వద్ద నిర్వహించనున్న కార్తీకదీపోత్సవానికి తరలి రావాలని 41 డివిజన్ కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ విజయలక్ష్మి 41వ డివిజన్లో కార్తీక దీపోత్సవానికి సంబంధించి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్లో ప్రతి ఇల్లు తిరిగి మహిళలను కార్తీక దీపోత్సవానికి బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బృహత్తర మైన దైవ కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. తమ డివిజన్లో బృహత్తరమైన దైవ కార్యక్రమం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండటం హర్షనీయమన్నారు. తమ డివిజన్లో దైవ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఇల్లిల్లూ తిరిగి మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వాన పత్రికలు అందజేశారు

రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అబూబకర్

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తోటపల్లి గూడూరు మండలం కోదూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్. అబూబకర్ ను అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ నుంచి అబూబకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. గత పాతికేళ్ల నుంచి అబూబకర్ తెలుగుదేశంలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి వివిధ రకాలుగా వత్తిళ్ళు వచ్చినా, ప్రలోభాలకు గురి చేసినా, బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం లెక్క చేయకుండా అబూబకర్ టీడీపీలోనే కొనసాగుతూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానిగా, మరి ముఖ్యంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వీరాభిమానిగా అబూబకర్ పార్టీలో గుర్తింపు వుంది. పార్టీ అభివృద్ధి కోసం అబూబకర్ చిత్తశుద్ధితో కృషి చేశారు. ముఖ్యంగా మైనారిటీల కోసం అబూబకర్ చేసిన కృషి అమోఘం. పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించిన టీడీపీ అధిష్టానం అబూబకర్ కు రాష్ట్ర స్థాయి పదవిని కట్టబెట్టింది. ఈ సందర్భంగా అబూబకర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు రైతులకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అబూబకర్ ఆకాంక్షించారు. తనను రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవికి ఎంపిక చేసిన మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డికి అబూబకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ బదిలీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ ను బదిలీ అయ్యారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా రమేష్ నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్నారు. నూతన జిల్లా విద్యాశాఖ అధికారి నియామకాన్ని వెంటనే తక్షణం చేపట్టాలని కమిషనర్ ను చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండడంతో పాటు కొన్ని అంశాలకు సంబంధించి డిఈఓకు కొందరు రాజకీయ నాయకులు, విద్యావేత్తలకు కొన్ని విభేదాలు తలెత్తాయి. దీంతో గత పది రోజులుగా ఆయన బదిలీ ఖాయమని అత్యంత విశ్వాసనీయమైన సమాచారం వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డీఈవో ను బదిలీ చేయడం జిల్లాలో చర్చాంశనీయమైంది.

ప్రతి రోజూ దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దు ల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీ మహావిష్ణువు శ్రీ అ య్య స్వామి ఆలయంలో ప్రతి నిత్యం దీక్ష బూని మాలదరించి న స్వాములకు దాతల దాతృ త్వంతో 41 రోజు రోజుకోక్క దా త పెరుతో మధ్యాహ్నం అన్న దానం,రాత్రి ఇంకోక దాత పెరు తో బిక్ష వితరణ డిసెంబర్ 5 తె ది వరకు జరుగుతుందని, శుక్ర వారం అన్నదాన దాత మెడి కోండ పవన్ కుమార్,సాయిమా ధవి(సాయిరాం మెడికల్స్) కు టుంబ సభ్యులు నిర్వహించారు. రాత్రి బిక్ష దాతలు కీ:శే: బండి జయ రామిరెడ్డి జ్ఞాపకార్థం బం డిశంకరమ్మ కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ నెల 14 వ తేది దెవాలయ ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప స్వామి మకర పూజ పద్దునెట్టంబడి జ్యోతి కార్యక్ర మాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని,శనివారం రాపూరు పట్టణంలో కెనరా(సిండికెట్) బ్యాంక్ సమీపంలోని సాయి వి ఫ్లేష్ (సురెష్ మినుములు) ఇంటిలో 5 వతెది అయ్యప్ప స్వామి మకర పూజ భజన జ్యో తి,పదునెట్టాంబడి పూజలు వై భవంగా నిర్వహించడం జరుగు తుందని,ఆలయ కమిటి తెలియజెసారు.

నెల్లూరు డీఈఓ అక్రమ బదిలీ ఆపాలి

విశాలాంధ్రబ్యూరో -నెల్లూరు: నెల్లూరు డిఈఓపి.రమేష్ బదిలీ చేయడం సరైన చర్యకాదని, తక్షణం బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడులకు మద్దతుగా పనిచేస్తూ అమ్మఒడి, నాడు నేడు, జగనన్న విద్యా కానుక తదితర ప్రభుత్వ పథకాలను చక్కగా అమలు చేస్తూ ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయ సంఘాలతో మంచిగా మసలు కొంటూ తన కంటూ ప్రత్యేకతను చాటుకొంటున్న డిఈఓ శ్రీ పి.రమేష్ ను అర్ధాంతరంగా రాజకీయ ఒత్తిడిలతో బదలీ చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని, ఇలాంటి చర్యలు నియంతృత్వ పరిపాలనకు నాందిగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ అనర్హులను ఓటర్లుగా నమోదు చేయడానికి అడ్డంకిగా ఉన్నారని, ప్రైవేటు టీచర్ల అక్రమ నమోదుకు మద్దతు తెలపడం లేదనే సాకుతో బదలీ చేశారనే వార్తలు వస్తున్నాయని, తక్షణం బదలీని నిలిపివేయాలని ఆయన కోరారు.

రుచితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-కందుకూరు: సుచిత భారత్ గ్యాస్ నిర్వాహకులు వాంకుడోతు రాజు సునీత దంపతుల కుమార్తె రుచిత ఓణీల మహెూత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై రుచితాను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. మా కోరికను మన్నించి రుచితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి రాజు దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

దేవాలయం పునర్:నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-కందుకూరు: అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి విరాళము. కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి కోరిక కోరికలు నెరవేర్చే మహాతల్లి అంకమ్మ తల్లి ఆలయ పున్న నిర్మాణం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. శుక్రవారం కీర్తిశేషులు చిలుకూరి పాటి సుబ్రహ్మణ్య చారి, ధర్మపత్ని భారతమ్మ కుమారుడు తారకేశ్వరా చారి, కోడలు దివ్య మనుమరాలు నాగ మౌనిక. అజిత్ కుమార్ కలసి 25,116 రూపాయలు ఆలయ నిర్మాణానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, సూరం వేణుగోపాల రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు ఉన్నత పాఠశాల తనిఖీ



విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక హెూలీ ఏంజెల్ ప్రైవేటు ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి శుక్రవారం తనిఖీ చేశారు పాఠశాల రికార్డులను తనిఖీ చేసిన అనంతరం ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్ పరీక్షలను తనిఖీ చేశారు క్లాస్ రూములను పరిశీలించారు పాఠశాల ప్రాంగణం ను పరిశీలించారు.

రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలి:ఏవో

విశాలాంధ్ర - కావలి : రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఏడిఏ కార్యాలయంలో శుక్రవారం ప్రస్తుత రబీ సీజన్ కు సమాయత్తం పరుచుటకు నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు సమీక్ష సమావేశాన్ని ఏడీఏ కన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రాజు మాట్లాడుతూ సీజన్ కు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ ఏడిఏ అనిత మాట్లాడుతూ పిఎం కిసాన్ వైఎస్ రైతు భరోసా అందని రైతులకు బ్యాంకు ఖాతా ఆధార్ నెంబరు ఫోన్ నెంబర్లను వెంటనే అనుసంధానం చేసుకునే విధంగా రైతులకు సూచించాలని కోరారు. ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు గ్రామాలలో వాలంటీర్ల సహాయంతో గుర్తించి ఈనెల 20వ తేదీ లోపల ఈ కేవైసీ పూర్తి చేయాలని తెలియజేశారు. రైతుల గుర్తింపు నమోదు ప్రక్రియ పద్ధతులను విఏఏలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నిర్మల, లలిత విజయలక్ష్మి, వేణు, ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

డీఈఓ రమేష్ బదిలీని ఆపాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ బదిలీని ఆపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ డిమాండ్ చేశారు.ఒంగోలు లోని ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు నమోదు ప్రక్రియలో పకడ్బందీగా నిర్వహిస్తున్న డీఈఓ ని బదిలీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతోనే బదిలీ చేస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లు అధికార పార్టీకి పడవని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులతో డబ్బుల ఒప్పందం చేసుకొని బోగస్ ఓట్లను తీసుకొని వచ్చి ఎన్రోల్ చేయించాలని చూసిన అధికార పార్టీ ఎత్తుగడను డీఈఓ గారు పసిగట్టి దొంగ ఓట్లన్నీ రిజెక్ట్ చేయడంతో డీఈఓపై కక్ష కట్టి నిన్నటి రోజున బదిలీ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవాలంటే విద్యాసంస్థల్లో ఆరు సంవత్సరాలు విద్యా బోధన చేసిన అనుభవంతో పాటు వాళ్ళు తీసుకుంటున్న జీతాలలో పిఎఫ్ కట్టి ఉండాలి, జీతాలు కూడా ఆన్లైన్ రూపంలో తీసుకుంటున్నట్టు ఉండాలన్నారు.ఇవన్నీ లేకోకుండా దొంగ ఓట్ల నమోదు చేసుకోవాలని అధికార పార్టీ ప్రయత్నం చేస్తుందిన్నారు. దీన్ని డీఈఓ పసిగట్టి బోగస్ ఓట్లను రద్దు చేయడంతో డీఈఓపై కక్షతో బదిలీ చేయడం జరిగిందన్నారు.తక్షణమే డీఈఓ బదిలీని ఆపాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గ్రహణం కారణంగా మంగళవారం ఆలయం మూసివేత

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు పంచాయతీ పరిధిలోని మద్దు ల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీ మహావిష్ణువు శ్రీ అ య్యప్పస్వామి దెవాలయం ఈ నెల 8వతెదిమంగళవారంచంద్ర గ్రహణం కారణంగా ఉదయం నుండె గుడి తీయబడదాని పూజా కార్యక్రమాలన్ని నిలిపి వెయడమైనదని,అన్నదాన కార్యక్రమం కూడా నిలిపివెయడం ఎటువంటి కార్యక్రమాలు జరగ వని ఆలయ కమిటీ తెలియ జెసారు.

రాజరాజేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కార్తీక శుక్రవారం సందర్భంగా వేలాదిమంది మహిళలతో కిటకిటలాడింది కార్తీక మాస పూజల్లో పెద్ద ఎత్తున భక్తుల పాల్గొని అమ్మవారితో పాటు పక్కనే ఉన్న సుందరేశ్వర స్వామిని దర్శించారు. కార్తీక శుక్రవారం సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ పూజా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

వాగ్దానాలు చేసి మోసం చేసిన చంద్రబాబే:ప్రసన్న

విశాలాంధ్ర- కోవూరు: మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు అధికారం కోసం రాష్ట్ర ప్రజలకు 660వాగ్దానాలు చెప్పి, పూర్తిగా అమలు చెయ్యకుండా మోసం చేసింది టీడీపీ ప్రభుత్వం అని మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి దుయ్యబట్టారు, కోవూరు మండలం, పాటూరు పంచాయతీ లో శుక్రవారం జరిగిన గడప గడప కు కార్యక్రమం లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి ఎంపిడిఓ శ్రీహరి, జడ్పీటీసీ, శ్రీలత. ఎంపీపీ. పార్వతి, వైస్ ఎంపీపీ, నరసింహులు రెడ్డి, స్థానిక సర్పంచ్, దేవి, ఎంపీటీసీ విజయసేన, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ విధిగా పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన ఆయుధం ఓటు హక్కు అన్నారు. శాసనమండలి ఎన్నికలు త్వరలో జరుగుతున్న నేపథ్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరూ విధిగా తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు కూడా వినియోగించుకునేలా విద్యావంతుల్లో అవగాహన కల్పించాలని కోరారు.

గ్రీవెన్స్ రీడ్రేసేల్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కందుకూరు: ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం పిఎం .కిసాన్ ,వైయస్సార్ రైతు భరోసా ఆన్లైన్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ పై శిక్షణ తరగతులను నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సుదర్శన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పిఎం కిసాన్, వైయస్సార్ రైతు భరోసా అందే విధంగా పారదర్శకంగా వీఏలు వీహెచ్ఎల్ ,చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శేషగిరి ,ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

గౌస్‌ను అభినందించిన ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైయస్సార్ అచ్యుమెంట్ అవార్డును పొందిన చెక్క నక్ష కేంద్రం నిర్వాహకులారు షేక్ గౌసే వేగమును స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం అభినందించారు అవార్డు పొందిన అనంతరం ఆమె ఎమ్మెల్యేని మేకపాటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతం నుంచి ఓ మహిళ అవార్డు పొందడం గర్వకారణమన్నారు అదేవిధంగా ప్రాచీన కళలకు సాంప్రదాయాలకు కట్టుబాట్లకు పల్లె సీమలు పట్టుకొమ్మలాంటి అన్నారు మిట్ట ప్రాంతం నుంచి ఓ మహిళ రాష్ట్రస్థాయిలో అవార్డు తీసుకోవడం ఈ ప్రాంత మహిళల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు చేసిందన్నారు చెక్క నక్ష కేంద్రానికి దేశస్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో గోశాయోగం ఎనలేని కృషి చేశారన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరిచంద్ర చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి కేంద్రం నిర్వాహకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

రబీలో విత్తనాలు ఎరువులు సిద్ధం

విశాలాంధ్ర-ముత్తుకూరు: మనల్ని రైతు అందరకు రవి సీజన్లో ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచామని మండల వ్యవసాయ అధికారి జోష్నారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముసునూరు వారి పాలెం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రవి సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు కావలసిన విత్తనాలను ఎరులను సిద్ధంగా ఉంచామని ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే రైతు భరోసా కేంద్రాలలో ఖరీఫ్లో పంటలు వేసిన రైతుల జాబితాను కూడా ఉంచడం జరిగిందని రైతులు తమ పేర్లు ఉన్నాయా లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని లేకుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. రైతు భరోసా, ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద రైతులు పేరు నమోదు చేయించుకున్నారని అయితే కొందరికి ఆధార్ లింకు కాలేదని అలాంటివారు మీ సేవకు వెళ్లి ఆధార్ లింక్ చేయించుకోవాలని ఆమె కోరారు. ఆధార్ లింక్ చేసుకున్న రైతులకు నగదు సుమారు మూడు రోజుల్లో తమ ఖాతాలకు జమ అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్లు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు: మండలంలో ఉన్న హై స్కూల్, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, కళాశాలల యాజమాన్యాలకు ఎన్నికల కి సంబంధించి ఫారం-18, ఫారం-19 దరఖాస్తు చేయడానికి కావాల్సిన అర్హతలు, అన్ని నిబంధనలను వివరించడం జరిగిందని కందుకూరు తహసిల్దార్ డి సీతారామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం బిఎల్ఓలు అందరూ అన్ని ప్రైవేటు, ప్రభుత్వ హై స్కూల్స్, కళాశాలల్లో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వారి అదేశముల మేరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ,బిఎల్ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు, వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు వైద్య సేవలందించడంలో జిజిహెచ్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో లో కానుపుల సంఖ్య, స్కానింగ్, సర్జరీలను ఇంప్రూవ్ చేయడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిధిలో అందించే వైద్య సేవలన్నింటీని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావాలని, తద్వారా ఆసు పత్రి అభివృద్ధికి నిధులు సమకూరడంతో పాటు మరింతగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేదానికి వీలుకలుగుతుందని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశ్రీ సేవలు అందించడంలో వచ్చే జనవరి నాటికి మంచి పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ను, హెచ్ఓడిలను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ, ఆస్పత్రి అభివృద్ధి నిధులను వినియోగించుకొని రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్, డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎక్యూప్మెంట్ కు చేపట్టాల్సిన మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా సమర్పించి పనులు మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలందించడంలో అవసరమైన సహాయ సహకారులు అందించడం జరుగుతుందన్నారు. ఖాళీగా వున్న డాక్టర్, సిబ్బంది పోస్టులను త్వరగా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ శ్రీమతి హరిత, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. శిద్దా నాయక్, డీఎంహెచ్ఓ డా.పెంచలయ్య, ఎపిఎంఎస్ఐడిసి ఈ ఈ శ్రీ విజయభాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కో ఆర్డినేటర్ శ్రీమతి సునంద, నెల్లూరు రూరల్ నియోజక వర్గ సమన్వయ కర్త శ్రీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సభ్యులు శ్రీ శ్రీనివాసులు, శ్రీ బ్రహ్మానంద రెడ్డి, అభిషేక్, శ్రీ వెంకటేశ్వర్లు, జిజిహెచ్ కు సంబంధించిన వివిధ విభాగాల హెచ్ఓడిలు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే నవంబర్ 15న నిరవధిక సమ్మె

-దేవరపాలెం ఐఎంఎల్ అండ్ బీర్ డిపో హమాలి కార్మికులు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెంలో ఎపిఎస్బిసిఎల్ ఐఎంఎల్ అండ్ బీర్ డిపో హమాలీ వర్కర్స్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మూడో రోజు డిపో ఎదుట మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలి రేట్లు బీమా సోకర్యం వంటి సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 15వ తేదీ నుండి సమ్మె నిర్వహిస్తున్నాం. బేవరేజస్ కార్పొరేషన్ డిపోల్లో ప్రారంభం నుండి ఎగుమతి,దిగుమతి పనులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకుర్చడంలో కీలక పాత్ర వహిస్తున్న హమాలీలకు ప్రభుత్వం నుండి పి.ఎఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు.అయితే ప్రతి సంవత్సరంకు ఒకసారి ఎగుమతి రేట్లుపై అగ్రిమెంట్ గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతున్నది.గత ఏడాది కుదిరిన ఒప్పందం ప్రకారం గత సంవత్సరం అక్టోబర్ 31వ తేదీ నాటికి ముగిసింది.2021 నవంబర్ ఒక్కటొవ తేదీ నుండి కొత్త కూలి రేట్లు ఇవ్వవలసి ఉన్నది. హమలిలందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు,పి.ఎఫ్,ఈ.ఎస్.ఐ పెన్షన్ సోకార్యలు కల్పించాలి.అలానే స్థానిక డిపోలు వర్షాలకు తట్టుకునే విధంగా తక్షణమే మరమ్మతులు చేయించాలి. కావున అధికారులు తక్షణమే పై సమస్యలపై జోక్యం చేసుకొని నవంబరు 14వ తేదీ లోగా సమస్యను సానుకూలంగా పరిష్కరించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నాం లేని యెడల నవంబర్ 15 నుండి నిరవధిక సమ్మెకు పునుకోగలమని తెలియజేస్తున్నాము.కార్యక్రమంలో హమాలీలు ఇ.భాస్కర్, వై.సాంబయ్య, నరసయ్య,జి. శివకుమార్, బి.రవీంద్ర, జి.కోటేశ్వరరావు, జి. జనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో వాలంటీర్ల జోక్యంపై సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-కందుకూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, వాలంటీర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై తెలుగుదేశం పార్టీ నేతలు గురువారం సబ్ కలెక్టర్ శోభిక కు ఫిర్యాదు చేశారు. నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారని, ఆ వివరాలను తమ అధికార పార్టీకి చేరవేస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల విధుల్లో వాలంటీర్లు జోక్యం చేసుకోకూడదని, అయినప్పటికీ వారు యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించి కొత్త ఓటర్ల వెరిఫికేషన్ విషయంలోనూ బి ఎల్ వోలు పక్షపాతం చూపుతున్నారని ఫిర్యాదు చేశారు. వాస్తవానికి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికే వెళ్లి కొత్త ఓటు గురించి ఎంక్వయిరీ చేయాల్సి ఉండగా, తమ దగ్గరికి వచ్చి సర్టిఫికెట్లు అందించాలంటూ బిఎల్వోలు మెలిక పెడుతున్నారని తెలిపారు. వెరిఫికేషన్ సమయంలో పట్టభద్రులు అందుబాటులో లేకపోతే, వారి తల్లిదండ్రులు ఇచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా ఓటు నమోదు చేసే అవకాశం ఉన్నా, బిఎల్వోలు మొండిగా వ్యవహరిస్తున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కొంతమంది అధికారుల తీరు చూస్తే అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు అర్థమవుతోందని, తక్షణమే జోక్యం చేసుకొని వారికి సరైన ఆదేశాలు ఇవ్వాలని టిడిపి నేతలు కోరారు. దానికి స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అలాంటి అక్రమాలు జరగకుండా సిబ్బందికి తగిన ఆదేశాలిస్తామని తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బత్తిన ఆదెమ్మ, పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

:అన్న ఆశయాల సాధనకు కుటుంబ సహకారంతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ప్రజాసేవే పరమావధిగా మెట్ట ప్రాంత అభివృద్ధికి మేకపాటి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని, దేశం గర్వించదగ్గ వ్యక్తిగా తన తనయుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ పరిధిలో నెల్లూరుపాళెం సెంటర్ వద్ద దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేసించి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ దివంగత మంత్రి తన తనయుడు మేకపాటి గౌతమ్ రెడ్డి నిరంతరం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ అందరి మన్ననలను పొందారన్నారు. తన తనయుడు గౌతమ్ రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి తమ కుటుంబమంతా ఆయన వెంటే నడుస్తున్నామని అన్నారు. కుటుంబంలో మంచి వ్యక్తి ఉంటే ఆ కుటుంబం అభివృద్ధిలోకి వస్తుందని అన్నారు. నాయకుడు ప్రజాధనానికి ధర్మకర్తగా ఉండాలని అన్నారు. నేను కాని నా కుమారులు కాని ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం, సంరక్షణ కోసం పనిచేస్తామని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి గా కానీ, కేంద్ర మంత్రిగా కూడా తన తనయుడు మేకపాటి విక్రమ్ రెడ్డి అవుతారన్నారు.

ఎంజీఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఆత్మకూరు నియోజకవర్గాన్ని తమ కుటుంబసభ్యులందరం కలసి ఏర్పాటు చేసిన ఎంజీఆర్ ఫౌండేషన్ ద్వారా మరింత అభివృద్ధి చేస్తామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేసించి మాట్లాడుతూ తనను నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబసభ్యుడిగా అక్కున చేర్చుకుని అభిమానిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. గౌతమన్న మన ముందు లేకపోవడం దురదృష్టకమన్నారు. ఆయన మనందరికి బలమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానతరం మాతో మనం జగనన్న వెంట నడవాలని చెప్పారన్నారు. తన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి శ్రీకీర్తిని ఫౌండేషన్ చైర్మన్‌గా తమ కుటుంబ సభ్యులను సభ్యులుగా ఉంటూ ఫౌండేషన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. తన అన్న కుమార్తె అన్యన్య ద్వారా యువతకు ఉద్యోగ రంగాల్లో అవకాశం కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇంకా ఐటీ కంపెనీలు తీసుకురావాలనే తన అన్న మేకపాటి గౌతమ్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని గజమాలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు.

రూ.2.50 కోట్లతో మున్సిపల్ బస్టాండ్

భూమి పూజ నిర్వహించిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఆత్మకూరు పట్టణంలో అత్యాధునిక నూతన హంగులతో దాదాపు రూ.2.50 కోట్లతో నిర్మాణం కాబోతున్న మున్సిపల్ బస్టాండ్ కు నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిలు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. తొలుత వేద పండితుల వేద మంత్రోచ్చారణలతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్, అధికారులు, వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులచే ఏర్పాటు చేసిన ఎంజీఆర్ ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.2.50కోట్లతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉండేలా మున్సిపల్ బస్టాండ్ ను నూతన హంగులతో ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రంలో తన సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. అందులో భాగంగా మున్సిపల్ బస్టాండ్ ను సుందరవనంగా తమ ఫౌండేషన్ ద్వారా స్వంత నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చారిత్రాత్మకం

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్రేషియా ప్రకటించడం చారిత్రకమని మనుబోలు గౌడ సంఘం నేతలు అధ్యక్షులు కుడుముల వెంకటరమణయ్య గౌడ్ దాసరి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మనుబోలు గమళ్ళపాలెం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గీత కార్మికుల కష్టసుఖాలను గమనించి చెట్టుపన్ను రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గీత కార్మికులు చనిపోతే 10 లక్షలు ,గాయాలపాలు అయితే ఐదు లక్షలు జీవోను ప్రవేశ పెట్టడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా చెరువుల వద్ద పంచాయతీ స్థలాల్లో ప్రభుత్వ స్థలాల్లో కళ్ళు చెట్లు ఉంటే వాటిని ప్రభుత్వం గుర్తించి కల్లుగీత కార్మికులకు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. అంతే కాకుండా గాయాల పాలైన కల్లుగీత కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి వారిని మామూలు మనుషులు చేసే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనితనానికి నిదర్శనం అన్నారు.మనుబోలు గౌడ కార్మికులు అందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. మండల అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో కల్లుగీత కార్మికులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానం ప్రకారం కలుగీత కార్మికులను ఆదుకోవడం అభినందనీయం అన్నారు. జై జగన్ జై కాకాణి అంటూ నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయం: సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామపంచాయతీ ప్రజల సమస్యలు పరిష్కారమే తమ ధ్యేయమని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు మండలంలోని చుండి గ్రామంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజల ఇబ్బందిని పరిష్కరించే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ఇరుపని సతీష్ చుండి గ్రామంలో చెడిపోయిఉన్న ఉన్న బోరును మరమ్మత్తులు చేయించారు. గతంలో కూడా గ్రామం లో నిరంతరం పర్యవేక్షిస్తూ వీధి దీపాలు మరమ్మత్తులు,ఫాగింగ్ మరియు గ్రామంలో బ్లీచింగ్ చల్లించుట తదితర అంశాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికికప్పుడు పరిష్కరిస్తూ సర్పంచ్ సతీష్ ముందుకు సాగుతూ అందరి అభిమానాన్ని పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ తో పాటు కార్యదర్శి అనిల్,గౌరవరపు నాగేంద్ర బాబు, బోర్ మెకానిక్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో పంచాయతీ కార్మికులతో వార్డు సభ్యులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయితీలో గత రెండు రోజుల నుండి పడుతు న్న వర్షలకి మురికి కాలువలలో చెత్త ప్లాస్టిక్ అడ్డు పడి వర్షపు నీటితో కలిసి డ్రైనేజ్ నీరు కూడా వీధు ల్లోకి రావడంతో వార్డు సభ్యులు వారివారి వార్డు లలో పంచా యతీ కార్మికులతో పారి శుధ్య పనులు చెయించడంలో 7 వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా స్వయంగా కార్మీకులతో వీధుల్లో పారిశుధ్య పనులను దగ్గరుండి మురికి కాలువలోని చెత్తను తొలిగించి, వీధుల్లోకి వర్షపు నీరు డ్రైనేజ్ నీరు రా కుండా కాలువలు పరిశుభ్రం చెయించడం, వీధి లైట్లును పరిశులించి లైట్లను ఏర్పాటు చెయడం వార్డులోని పంచాయతీ సమస్యలను పరష్కరించడం,వార్డు సమస్యలను తనఇంటి సమస్యలుగా పరిష్కరించడంతో వార్డు నివాసస్తులు ఆరీ ఫా కు అభినందన తెలియజెసారు.

14న మాటమంతి కార్యక్రమం

ఫోటో - 24

విశాలాంధ్ర-కందుకూరు: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సూచన మేరకు కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య ఆధ్వర్యంలో నవంబర్ 14న కందుకూరు నియోజకవర్గంలో మాటామంతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సౌభాగ్య ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి అల్లం సుమతి, ఉపాధ్యక్షురాలు పోట్లూరి అంజమ్మ, చెరువుపల్లి లక్ష్మీదేవి, కార్యనిర్వాహక కార్యదర్శులు కాకుమాని సుధ, దావులూరి శేషమ్మ, గోకరాజు అంకమ్మ, కార్యదర్శులు పొన్నగంటి కుమారి, బాష్యం ఉష, సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ షేక్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ అక్రమ బదిలీ ఆపాలి

విశాలాంధ్ర-సీతారాంపురం: ముక్కుసూటిగా, అన్ని కార్యక్రమాలను సక్రమంగా, సకాలంలో నిర్వహిస్తారనే మంచిపేరు ఉన్న నెల్లూరు డి.ఈ.ఓ పి.రమేష్ బదిలీ చేయడం సరైన చర్యకాదని, తక్షణం బదలీ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడులకు మద్దతుగా పనిచేస్తూ అమ్మఒడి, నాడు నేడు, జగనన్న విద్యా కానుక తదితర ప్రభుత్వ పథకాలను చక్కగా అమలు చేస్తూ ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయ సంఘాలతో మంచిగా మసలుకొంటూ తన కంటూ ప్రత్యేకతను చాటుకొంటున్న డిఈఓ పి.రమేష్ ను అర్ధాంతరంగా రాజకీయ ఒత్తిడిలతో బదలీ చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేననీ, ఇలాంటి చర్యలు నియంతృత్వ పరిపాలనకు నాందిగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ అనర్హులను ఓటర్లుగా నమోదు చేయడానికి అడ్డంకిగా ఉన్నారని, ప్రైవేటు టీచర్ల అక్రమ నమోదుకు మద్దతు తెలపడం లేదనే సాకుతో బదలీ చేశారనే వార్తలు వస్తున్నాయని, తక్షణం బదలీని నిలిపివేయాలని ఆయన కోరారు.

వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపుకు విఎస్‌యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ఈ నెల 20 నుంచి 29 వరకు గుజరాత్ లోని ఆనంద్ లో వున్నా సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం లో జరుగు జరుగు వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు కు వి ఎస్ యు నుంచి ఇద్దరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన వాలంటీర్లను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి గారు ఎంపిక పత్రాన్ని అందచేసి అభినందనలు తెలియచేసారు. ఎ ఈశ్వర్ (కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల) పి ప్రియా (ఎస్ కె ఆర్ ప్రభుత్వ కళాశాల) లు ఎంపిక అయ్యారు. ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు లో ఉత్తమ ప్రతిభ కనపరచి రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపిక అయ్యి విశ్వవిద్యాలయ పేరును జాతీయ స్థాయి లో మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. రిజిస్ట్రార్ డా. పి రామచంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనందకుమార్ బాబు, సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం , డా. ఆర్ ప్రభాకర్ మరియు డా. టి వీరా రెడ్డి అభినందనలు తెలియచేసారు. ఎంపికయిన వాలంటీర్లకు రాష్ట్ర అధికారి డా. పి అశోక్ రెడ్డి మరియు రీజినల్ డైరెక్టర్ శ్రీ ఎ రామకృష్ణ గారు అభినందనలు తెలియజేశారు.

పిడూరు గ్రామ మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం పిడూరు గ్రామ మాజీ సర్పంచ్ మోచర్ల మస్తానమ్మ (58)శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతి పట్ల గ్రామ సీనియర్ వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మస్తానమ్మ మృతి పట్ల మన్నెమాల సాయి మోహన్ రెడ్డి మాట్లాడుతూ మస్తానమ్మ గతంలో సర్పంచిగా గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.